క్లుప్తంగా

పరీక్షలను పక్కాగా నిర్వహించాలి



నిజామాబాద్అర్బన్: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28నుంచి మార్చి 19వరకు జరుగనున్న ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నగర సహాయ కార్యదర్శి నవీన్, కృష్ణ, పవన్‌కళ్యాణ్, వంశీ, రోహిత్ పాల్గొన్నారు

సాధన చేస్తే ఏదైనా సాధ్యం



నిజామాబాద్అర్బన్: ప్రతీ విద్యార్థి నిష్ఠతో సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని డీఐఈవో రఘురాజ్, నగర ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. నగరంలోని నారాయణ జూనియర్ కళాశాల 2వ వార్షికోత్సవం శనివారం బస్వాగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ ర్యాంకులు సాధించి, తల్లిదండ్రులు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల కోర్ డీన్ వీరాంజనేయ ప్రసాద్, ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అలరించిన క్రాఫ్ట్ మేళా



నిజామాబాద్అర్బన్: నగరంలోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన క్రాఫ్ట్ మేళా అలరించింది. విద్యార్థులు వివిధ పనికిరాని వస్తువులతో రూపొందించిన కళాత్మక, ఉపయోగపడే వస్తువులను తయారు చేశారు. కార్యక్రమానికి మేయర్ నీతూకిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, మేళాను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పనికిరాని వస్తువులు మరో విధంగా ఉపయోగపడతాయని విద్యార్థులు నిరూపించారన్నారు. విద్యార్థులకు మాంటిస్సోరి విద్యా విధానంలో భాగంగా అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ లతాగౌడ్, చైర్మన్ నర్సింగ్ రావు, విద్యార్థులు ఉన్నారు.

'బదిలీ' అధికారులకు సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని ఏడో బెటాలియన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న అధికారులకు మంగళవారం కమాండెంట్ రాంప్రకాష్, సిబ్బంది సన్మానించారు. డీఎస్పీ విష్ణుమూర్తి, ఏవో హంసరాణి ఇటీవల బదిలీ కాగా, వారిని సత్కరించి రిలీవ్ చేశారు. అసిస్టెంట్ కమాండెంట్ భాస్కర్‌రావు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుపై హర్షం

నిజామాబాద్అర్బన్: జీవో 317ద్వారా అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంపై టీఎస్ యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడాన్ని స్వాగతించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నిజామాబాద్అర్బన్: ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పోస్ట్‌మెట్రిక్, ప్రి మెట్రిక్ ఎస్ఎంహెచ్ హాస్టల్స్ వార్డెన్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో హాస్టల్ నిర్వహణ చాలా కష్టంగా మారిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, నిధులు విడుదల చేయాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

బడిలో మాక్ పోలింగ్



నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని మంచిప్ప ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ (మాదిరి) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు పోలింగ్ సిబ్బందిగా, పోలీసులుగా, ఆరోగ్యా కార్యకర్తలుగా మారి ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ చేశారు. హెచ్ఎం సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



పూలాంగ్ చౌరస్తా

City Pointer

నగరంలో ప్రధాన కూడలి
- ర్యాలీలు, ఊరేగింపులు ఇక్కడి నుంచే మొదలు
- ప్రచార బోర్డుల ఏర్పాటుకూ ఇక్కడే ప్రాధాన్యత

నిజామాబాద్ సిటీ : జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తాకు ఓ ప్రత్యేకత ఉంది. నగరానికి ఎవరూ వచ్చినా.. ఏ ర్యాలీ మొదలుపెట్టాలన్నా.. ఊరేగింపులకు, ప్రచారాలకు పూలాంగ్ చౌరస్తా కేరాఫ్‌గా మారింది. గతంలో నగర అభివృద్ధికి ముందు సాయంత్రం ఆరు గంటలు అయ్యిందంటే చాలు పూలాంగ్ చౌరస్తా నుంచి ఎల్లమ్మగుట్ట చౌరస్తా వైపు వెళ్లాలంటే జనసంచారం లేక నగరవాసులు జంకేవారు. అలాంటిది ఇప్పుడు పూలాంగ్‌చౌరస్తా రద్దీగా మారిపోయింది. నగరవాసులే కాకుండా వివిధ జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లేవారు తప్పని సరిగ్గా పూలాంగ్ చౌరస్తా మీదుగానే వెళ్లవలసి ఉంటుంది. దాంతో ఇతర జిల్లాల ప్రజలు సైతం పూలాంగ్‌చౌరస్తాను గుర్తు పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతం వైపు నుంచి నిర్మల్ జిల్లా బాసరకు ప్రతివారం వేలాది మంది బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి లేదా, అక్షర అభ్యాసాలకు వెళ్తుంటారు. అటువంటి వారికి బాసర వెళ్లే మార్గం తెలియక నిజామాబాద్ నగర శివారుకు చేరుకోగానే బాసరకు రూట్ అడిగితే నగర ప్రజలు పూలాంగ్‌చౌరస్తా మీదుగా వెళ్లాలని సూచిస్తుంటారు. ఇలా పూలాంగ్ చౌరస్తా ప్రత్యేకత చాటుకుంటోంది.

నిత్యం వేలాది వాహనాలు..

పూలాంగ్‌చౌరస్తా మీదుగా నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ఈ చౌరస్తాలో అనేక వ్యాపార, వాణిజ్య ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే ఎవరికైనా రాజకీయ పదవులు వస్తే లేదా జన్మదిన, వివాహ వేడుకల శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీల బోర్డుల ఏర్పాటుకు పూలాంగ్ చౌరస్తా అందరికీ అనువుగా మారింది.

రైతులపై కాల్పులు జరపడం సరికాదు

సిరికొండ/డిచ్‌పల్లి: దేశ రాజధాని డిల్లీలో నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పులు జరపడం సరికాదని వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్యలను ఖండిస్తూ శనివారం పలు మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. సిరికొండలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో, డిచ్‌పల్లి ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతును కాల్చి చంపి, మిగతా రైతులను రబ్బరు బుల్లెట్లతో గాయపర్చిన పోలీసులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సాయాగౌడ్, మురళి, గంగాధర్, మోహన్, సాయిబాబా, మారుతి, సాగర్, సాయిలు, రమేష్, దామోదర్, బాబన్న, లింబాద్రి, కిషోర్, నాగన్న, రాములు, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయాలి

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయడానికి నూతన కార్యవర్గ సభ్యులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అధ్యక్షుడు కరిపే రవీందర్ పేర్కొన్నారు. ఖలీల్‌వాడిలోని సంఘ కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సంఘానికి నలుగురు ఉపాధ్యక్షులు, నలుగురు సంయుక్త కార్యదర్శులు, ఐదుగురు కార్యనిర్వాహక కార్యదర్శులు, ఇద్దరు పబ్లిసిటీ సెక్రటరీలు, ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాటం చేసి పరిష్కరించుకుందామన్నారు. సంఘం గౌరవ సలహాదారు ఆకుల ప్రసాద్, సంఘం ప్రధాన కార్యదర్శి మంత చంద్రమోహన్, కోశాధికారి విట్టల్ ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అతీక్ హైమద్, జిల్లా బీసీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మాడవీటి వినోద్ కుమార్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పద్మలత, నాయకులు జగదీశ్వర్, సాయిలు, సిర్ప గోవర్ధన్, ఉత్తం, శ్రీనివాస్, సంజీవ్, నర్సయ్య, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరిపే రవీందర్

అధ్వానంగా గ్రామీణ రోడ్లు



ఖానాపూర్ గ్రామంలో ధ్వంసమైన రోడ్డు

నిజామాబాద్ రూరల్: మండలంలోని అర్సపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. నిత్యం బిజీగా ఉండే ఈ రోడ్లు గుంతలు పడటంతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లి రైల్వేగేటు వద్ద రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. మాధవనగర్ ఆర్వోబీ పనులు జరుగుతున్న నేపథ్యంలో కంఠేశ్వర్ బైపాస్ గుండా హైదరాబాద్ మహారాష్ట్ర, బాసర్– బైంసా, నవీపేట్, బోధన్ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఖానాపూర్ గ్రామంలో సగం వరకు రోడ్డు మరమ్మతులు చేసి అసలు గ్రామం నడి ఒడ్డున ఉన్న రోడ్డును వదిలేశారు. దీంతో గుండారం, తిర్మన్‌పల్లి, పాల్దా, జన్నేపల్లి వెళ్లే ప్రయాణీకులు గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్నారు. ఖానాపూర్ గ్రామంలో గ్రామ ముఖద్వారం నుంచి దాదాపు 500 మీటర్ల వరకు నూతనంగా రోడ్డు వేశారు. మిగితా రోడ్డు కిలోమీటరుపైన అలానే వదిలేశారు. దీంతో దుమ్ము, దూళి లేచి వాహనాలు నడపలేకపోతున్నారు. అధికారులు త్వరగా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



రహదారిపై తేలిన రాళ్లు

వాహనదారులకు ఇక్కట్లు



ఖానాపూర్ స్వాగత తోరణం నుంచి దాదాపు 500 మీటర్లు రోడ్డు నూతనంగా వేశారు. మిగితా రోడ్డును అలాగే వదిలివేశారు. దీంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనల వెనుక వచ్చే దుమ్ముతో ప్రయాణికులు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు పట్టించుకొని రోడ్డు వేయాలి.

– కొర్వ రాజేంద్రప్రసాద్, ఖానాపూర్

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



నిజామాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించాలని సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ బృంద సభ్యుడు నాగరాజు పేర్కొన్నారు. మండలంలోని గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జెడ్పీహెచ్ఎస్)ను శనివారం ఆయన తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులతో ఉదయం ప్రార్థన నిర్వహించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, సమాదానాలు రాబట్టారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. హెచ్ఎం శకుంతలదేవి, ఉపాధ్యాయులు జయసాగర్, మంజులత, కృష్ణారెడ్డి, శ్రీరామ్ లక్ష్మణ్, దేవేందర్, ఉమాదేవి పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



ధర్పల్లి: ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో బాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని డీబీ తండాలో శనివారం ఉపాధి హామీ పనులను, నర్సరీ, పల్లె ప్రగతి వనాలను పరిశీలించారు. గ్రామాల్లో చెత్త డంపింగ్‌యార్డ్‌లను వినియోగించుకోవాలని, గ్రామాల్లో చెత్త లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి, నల్లవెల్లి, డొన్కల్ గ్రామాల్లో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిచ్‌పల్లి అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సిర్నాపల్లి 33/11 సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని రిటైర్డు ఉపాధ్యాయుల రిజిస్టర్డ్ ప్లాట్లను కబ్జా చేసి, విక్రయాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయత్ రాజ్ టీచర్స్ కో– ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కిష్టయ్య, గంగాధర్, డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం వారు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 1991–92లో సొసైటీ వారు ఇతర భూములతోపాటు 171 సర్వే నంబర్‌లో 8 ఎకరాల ఐదు గంటల భూమిని సంస్థ తరుపున రిజిస్టర్ చేసుకున్నామన్నారు. ఇటీవల సుమారు ఆరు ఎకరాల స్థలంలో 185ప్లాట్స్ చేయగా, అందులో సుమారు 50 ప్లాట్లు ఆక్రమణకు గురయ్యాయన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు వయోభారంతో నిస్సహాయ స్థితిలో ఉన్నామన్నారు. కబ్జాపై కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ అధికారులకు సైతం విన్నవించామన్నారు. ఇట్టి భూమిలో మల్యాల గోవర్ధన్, నూర్జహన్, కృష్ణ, రమేష్‌బాబు పలుమార్లు కనిపిస్తున్నారన్నారు. సొసైటీ ప్రతినిధులు గంగాధర్, భాగేందర్, తారాచౌదరి, భోజగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీరాములు, వసంతరావు, ఎల్లాగౌడ్, రాజేశ్వరి, శంకర్, సంతోష్‌రావు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



గంజ్- దుబ్బ చౌరస్తాలో ధ్వంసమైన డివైడర్

డివైడర్లకు మరమ్మతులేవి?

నగరంలోని గంజ్ నుంచి దుబ్బ చౌరస్తా వరకు రోడ్డు మధ్యలో డివైడర్లకు భారీ ఖర్చుతో మార్బుల్స్ అమర్చారు. ప్రస్తుతం అవి ఊడిపోతున్నాయి. దీంతో డివైడర్ చూడడానికి అందవికారంగా కనిపిస్తోంది. అధికారులు వాటికి మరమ్మతులు చేసి, సరిచేయాలని నగర వాసులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం..

■ **వైభవంగా శ్రీవారి ఉత్సవాలు**



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో 22వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం ఆలయంలో స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. అలాగే గ్రామంలో రథోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

■ **ఘనంగా బోనాల ఊరేగింపు**



సిరికొండ: మండల కేంద్రంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలను శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లి, అమ్మవారికి సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

■ **నేటినుంచి మార్కండేయ ప్రతిష్ఠాపనోత్సవాలు**



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో నేటినుంచి భక్త మార్కండేయ సహిత శివపంచాయతన నవగ్రహ ఆలయ త్రితల రాజగోపుర కలశ జీవధ్వజ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్టు నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య తెలిపారు. మార్కండేయ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 29వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు త తెలిపారు. వేడుకలకు జగద్గురు శంకరాచార్యులు విద్యారణ్య భారతి స్వామి పాల్గొననున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులకు మహా అన్నప్రసాదం జరుగుతుందన్నారు. సంఘ ప్రతినిధులు పుల్గం హన్మాండ్లు, గంట్యాల వెంకట్ నర్సయ్య, గుండయ్య, విఠల్, మోహన్, దేవదాస్, శంకర్, గంగాదాస్, నాగభూషణం పాల్గొన్నారు.

■ **సరస్వతీమాత ఆలయ వార్షికోత్సవాలు**



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో సరస్వతి మాత ఆలయ వార్షిక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే గ్రామంలో అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు.

■ **లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం**



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ ఆనందగిరి లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగూ భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఆత్మ్యార్ గంగు బాలయ్య, మాజీ ఎంపీపీ దీకొండ హరిత, శ్రీనివాస్, ఇట్టెడి గణేష్, తిరుపతి, దినేష్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

■ **ఘనంగా ముజిగె మల్లన్న జాతర**

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలో శనివారం వీడీసీ ఆధ్వర్యంలో ముజిగె మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు స్వామిని దర్శించుకుని భక్తితో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించారు. అలాగే మంథని గ్రామంలో రంగ నాయక స్వామి జాతరను ఘనంగా నిర్వహించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,350	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	59,340		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	65	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	35	60	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సుందరం మాస్టర్ (తెలుగు) - 11.15, 10.30 భ్రమయుగం (తెలుగు) - 1.50, 7.40 ఈగల్ (తెలుగు) - 4.40
స్క్రీన్-2	ఆర్టికల్ 370 (హిందీ) - 10.40, 4.30 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 1.45, 10.30, హనుమాన్ (తెలుగు) - 7.30
స్క్రీన్-3	ఆర్టికల్ 370 (హిందీ) - 1.30, 10.30 హనుమాన్ (తెలుగు) - 4.35, సుందరం మాస్టర్ (తెలుగు) - 7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆర్టికల్–370 (హిందీ) - 1.00, 7.10, 10.35, సుందరం మాస్టర్ (తెలుగు) - 4.25
స్క్రీన్-2	సిద్ధార్థరాయ్ (తెలుగు) - 1.30, భ్రమయుగం (తెలుగు) 4.40, 10.40, ఊరి పేరు భైరవకోన (తెలుగు)-7.40
స్క్రీన్-3	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ) - 10.05, 6.35, 9.55, తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి - 1.25, ఊరి పేరు భైరవకోన (తెలుగు) 3.35
స్క్రీన్ -4	ముఖ్యగమనిక (తెలుగు) - 1.05, మస్తు షేడ్స్ ఉన్నయ్‌రా 3.50, హనుమాన్ (తెలుగు) - 6.50, సుందరం మాస్టర్ (తెలుగు) 10.10
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ)
లలితామహల్	భ్రమయుగం (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)